# ఎడతెరిపిలేని వాన

**పొంగుతున్న వాగులు, వంకలు**
**స్తంభించిన జనజీవనం**
**సింగరేణిలో బొగ్గు ఉత్పత్తికి ఆటంకం**

**ఖమ్మం, జూలై 25(మనం బ్యూరో) :** ఉమ్మడి ఖమ్మం జిల్లా లో ఎడతెరిపి లేని కురుస్తోంది. మూడు రోజులుగా జనజీవనం స్థంభించిపోయింది. జిల్లాలో వాగులు, వంకలు పొంగిపొర్లుతున్నాయి. మున్నేరు వాగు ఉధృతంగా ప్రవహిస్తోంది. ఏన్కూరు మండలంలోని రేపల్లివాడ వాగు పొంగిపొర్లడంతో రాకపోకలు స్తంభించిపోయాయి. తిరుమలాయపాలెం మండలంలోని కాకరవాయి గ్రామంలో ఇళ్లల్లోకి వరద నీరు చేరింది. పలు చోట్ల రోడ్లన్నీ ధ్వంసమవుతున్నాయి. కొత్తగూడెం, ఇల్లందు, సత్తుపల్లి, మణుగూరు ఓసిల్లో బొగ్గు ఉత్పత్తికి ఆటంకం ఏర్పడింది. ఇంకా రెండు రోజుల పాటు వర్షాలు ఉండడంతో అధికారులు అప్రమత్తమయ్యారు. వర్షం ఉన్న సమయంలో ప్రజలు ఇళ్ల నుండి బయటకు రావొద్దంటూ అధికారులు అవగాహన కల్పిస్తూ హెచ్చరికలు జారీ చేస్తున్నారు. ఇదే సమయంలో పోసిన నార్లు దెబ్బతింటాయోమోనని రైతులు ఆందోళన చెందుతున్నారు.




మనం
ఖమ్మం
భద్రాద్రి కొత్తగూడెం-మహబూబాబాద్
బుధవారం | 26 | జూలై | 2023 | పేజీలు : 7




# వనమాపై అనర్హత వేటు

- హైకోర్టు సంచలన తీర్పు
- ఎన్నికల అఫిడవిట్ లో తప్పుడు సమాచారం ఇచ్చారని అభియోగం
- వనమా ఎన్నికపై తెలంగాణ హైకోర్టును ఆశ్రయించిన మాజీ ఎంఎల్ఏ జలగం వెంకటరావు
- తీర్పు ఇచ్చిన సమయం నుండి వనమాను ఎంఎల్ఏగా పరిగణించరాదు
- 2018 నుండి జలగంను ఎంఎల్ఏగా పరిగణించాలని హైకోర్టు తీర్పు



**భద్రాద్రి కొత్తగూడెం, జూలై 25 (మనం ప్రతినిధి):** కొత్తగూడెం నియోజకవర్గ ఎంఎల్ఏ వనమా వెంకటేశ్వరరావుపై తెలంగాణ హైకోర్టు అనర్హత వేటు వేసింది. 2018లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో కొత్తగూడెం నియోజకవర్గం నుండి కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీచేసి గెలుపొందిన వనమా వెంకటేశ్వరరావు తాను ఎన్నికల కమీషన్ కు సమర్పించిన అఫిడవిట్ లో తప్పుడు సమాచారం సమర్పించారని, ఈ కారణంగా వనమాను అనర్హుడిగా ప్రకటించాలని, 2018 ఎన్నికల్లో వనమాపై టిఆర్ఎస్ అభ్యర్థిగా పోటీచేసి రెండవ స్థానంలో నిలిచి స్వల్ప తేడాతో ఓడిపోయిన మాజీ ఎంఎల్ఏ జలగం వెంకటరావు 2019లో తెలంగాణ హైకోర్టును ఆశ్రయించారు. రెండేళ్ళ పాటు కరోనా ప్రభావంతో 6లో..

# విద్యా, వైద్యంపై ప్రత్యేక దృష్టి

**పరిశుభ్రత, డ్రై డే గురించి అవగాహన కల్పించాలి**
**జెడ్పీ సర్వసభ్య సమావేశంలో జెడ్పీ ఛైర్మన్ లింగాల కమల్‌రాజు**





**ఖమ్మం, జూలై 25(మనం బ్యూరో):** విద్యా, వైద్యం పై రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టి, కోట్లాది రూపాయలు వెచ్చించి, అన్ని విధాలా అభివృద్ధి చేస్తుందని జిల్లా ప్రజాపరిషత్ ఛైర్మన్ లింగాల కమలరాజ్ అన్నారు. మంగళవారం జిల్లా ప్రజాపరిషత్ సమావేశ మందిరంలో జిల్లా ప్రజాపరిషత్ ప్రత్యేక సాధారణ సర్వసభ్య సమావేశాన్ని ఛైర్మన్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రాష్ట్రం వైద్య, విద్య పరంగా ఎంతో అభివృద్ధి చెందినదని అన్నారు. సబ్ సెంటర్లు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో అన్ని రకాల సదుపాయాలు కల్పించి, పేదలకు మెరుగైన వైద్యం అందిస్తున్నట్లు తెలిపారు. వర్షాకాలం దృష్ట్యా సీజనల్ వ్యాధులు ప్రబలకుండా అన్ని ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన అన్నారు. పరిశుభ్రత, డ్రై డే గురించి ప్రజల్లో ప్రజాప్రతినిధులు విస్తృత అవగాహన కల్పించాలన్నారు. ప్రకృతి కరునించిందని, వర్షాలు పడుతుండడంతో చెరువులు, కుంటలు నిండు కుండల్లా మారాయని అన్నారు. త్రాగు నీటి సమస్య ఎదురయ్యేది లేదని ఆయన తెలిపారు. మన ఊరు-మన బడి కార్యక్రమంతో కార్పోరేట్ పాఠశాలల కంటే మెరుగ్గా ప్రభుత్వ పాఠశాలలు మారాయని అన్నారు. అన్ని మౌళిక వసతులు, నిష్ణాతులైన ఉపాధ్యాయులతో పిల్లలకు ఉచిత, నాణ్యమైన 56లో..



# ముఖ్యమంత్రి కెసిఆర్‌పై అవాకులు పేలొద్దు

**పొంగులేటిపై తాతా మధు ఫైర్**

**ఖమ్మం, జూలై 25(మనం బ్యూరో) :** సిఎం కేసీఆర్‌పై అవాకులు, చెవాకులు పేలొద్దని మాజీ ఎంపీ, కాంగ్రెస్ ప్రచార కమిటీ కో ఛైర్మన్ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు, ఎంఎల్సి తాతా మధు హితవు పలికారు. మంగళవారం తెలంగాణ భవన్‌లో జరిగిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఆర్థిక బల అహంకారంతో దళిత సామాజికవర్గ శాసనసభ్యులపై నీ ప్రతాపం చూపించాలను కుంటున్నావా..?,సత్తుపల్లి నియోజకవర్గంలో సండ్ర వెంకట వీరయ్య గెలుపు ఖాయం.. ఆర్థిక ధన బలంతో విర్రవీగుతున్న శ్రీనివాస్ రెడ్డి తలకింద తపస్సు చేసిన ఖమ్మం జిల్లాలో రవ్వ గింజంత ప్రభావం కూడా ఉండదు...చైతన్యవంతమైన ఖమ్మం జిల్లాలో రాజకీయ అజ్ఞానిగా శ్రీనివాస్ రెడ్డి మిగిలిపోతావని హెచ్చరించారు. వర్గ పోరుకు కేరాఫ్ అయిన నీ చేరికతో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఆందోళన 6లో..

# అర్హులైన బీసీ సోదరులందరికీ ఆర్థిక సహాయం అందించాలి

## డిఆర్‌ఓకి టిడిపి ఆధ్వర్యంలో వినతి



**ఖమ్మం, జూలై 25 (మనం న్యూస్) :** తెలుగుదేశంపార్టీ ఖమ్మం పార్లమెంట్ కమిటీ ఆధ్వర్యంలో నూతన కలెక్టర్ వారి కార్యాలయ ప్రాంగణంలో డిఆర్‌ఓని కలిసి బి.సి. సంక్షేమశాఖ ద్వారా లక్ష రూపాయల ఆర్థిక సహాయం అర్హులందరికీ ఇవ్వాలని వినతిపత్రం అందించారు. బి.సి. సంక్షేమశాఖ ద్వారా లక్ష రూపాయల ఆర్థిక సహాయం ఇస్తామని చెప్పడంతో చాలా మంది దరఖాస్తు చేసుకున్నారని తెలిపారు. క్షేత్రస్థాయిలో అధికారులు విచారణలో అధికారపార్టీ నాయకుల జోక్యంతో అవకతవకలు జరిగి, అర్హులైన వారికి అన్యాయం జరుగుతుందని తెలిపారు. ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం నిష్పాక్షిక విచారణ జరిపి అర్హులైన బిసి సోదరులకు సహాయం ఇవ్వాలని కోరారు. కార్యక్రమంలో ఖమ్మం పార్లమెంట్ ఉపాధ్యక్షులు మల్లాది హనుమంతరావు, కొండబాల కర్ణాకర్,అరెం రామయ్య, ప్రధాన కార్యదర్శి కేతినేని హరీష్, నాగార్జునవు శ్రీనివాస్, రాష్ట్ర మహిళా కార్యదర్శి చుండూరు రాజరాజేశ్వరి, మల్లెంపాటి అప్పారావు, పృధ్వి రావుట్ల సత్యనారాయణ, నున్న నవీన్, కృష్ణ ప్రసాద్, కాసాని బ్రహ్మం, గోపి రవి, తదితరులు పాల్గొన్నారు.

# ప్రాథమిక పాఠశాలల పనివేళలల మార్పు ఉత్తర్వులు ఉపసంహరించాలి : టిఎస్ యుటిఎఫ్



**ఎర్రుపాలెం, జూలై 25 (మనం న్యూస్):** ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలల పనివేళలను ఉదయం 9.00 బదులు 9.30 గంటలకు ప్రారంభించటం అశాస్త్రీయమని తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ అభిప్రాయ పడుతున్నది. పని వేళలు మార్చాలంటే నిపుణుల కమిటీని ఏర్పాటు చేసి విద్యార్థులు, తల్లిదండ్రులు తదితర భాగస్వాముల (స్టేక్ హోల్డర్స్) అభిప్రాయాలను సేకరించి నిర్ణయించాల్సి ఉందని తెలిపారు. విద్యాహక్కు చట్టం అమలులోకి వచ్చిన సందర్భంలో ఆ విధంగా చర్చించి నిర్ణయించిన ప్రస్తుత పనివేళలను ఏమాత్రం చర్చ లేకుండానే మార్పు చేయటం విచారకరమని పేర్కొంది. ఈ మార్పు కొద్దిమంది ఉపాధ్యాయులకు ఉపయోగపడవచ్చునేమో కానీ విద్యార్థులకు, తల్లిదండ్రులకు ఏమాత్రం ఉపయోగం లేదు. ప్రభుత్వ పాఠశాలలకు తీవ్ర నష్టం కలిగిస్తుందని, ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల నమోదుపై ప్రభావం చూపుతుందని తెలిపారు. రాష్ట్ర విద్యా శాఖ పాఠశాలల పనివేళలల మార్పుపై అశాస్త్రీయంగా ఇచ్చిన ఉత్తర్వులను ఉపసంహరించుకోవాలని టిఎస్ యుటిఎఫ్ టీఎస్ ఖమ్మం జిల్లా ఆడిట్ కమిటీ సభ్యులు అనుమోలు కోటేశ్వరరావు, ఎర్రుపాలెం మండల అధ్యక్షుడు బండారు నాగరాజు డిమాండ్ చేశారు. గ్రామీణ ప్రాంతాల్లో విద్యార్థుల తల్లిదండ్రులు వ్యవసాయ పనులకు ఉదయం 8 గంటల లోపు వెళ్ళుచున్నారు విద్యార్థులు ఇంటిదగ్గర ఇబ్బందులు పడవలసి వస్తుందని అని వారు అన్నారు. ఈ ప్రకటన ఇచ్చిన వారిలో ఉపాధ్యక్షులు కంచర్ల శ్రీనివాసరావు, ట్రెజరర్ లంక నాగేశ్వరరావు, వై నాగమణి, ఎన్ అజయ్ కుమార్ ,నంద్రు వెంకటేశ్వరరావు ,బి రాజారావు, డి మహేంద్ర, ఎన్ సైదారావు ,వై చిన్ని, వెంకటకృష్ణ ,ఎం రవికుమార్, కె కృష్ణవేణి ఉన్నారు.

# మైనార్టీలకు పెద్దపీట వేస్తున్న ప్రభుత్వం



**కారేపల్లి, జూలై 25 (మనం న్యూస్) :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మైనార్టీలకు పెద్దపీట వేస్తుందని ఈ విషయం మైనారిటీల రుణాలతో మరొకసారి రుజువైందని బీఆర్ఎస్ మైనారిటీ నాయకుడు, సింగరేణి గ్రామపంచాయతీ పదవ వార్డు మెంబర్ ఎస్కే గౌసుద్దీన్ అన్నారు. మండల కేంద్రంలో మంగళవారం ఆయన మాట్లాడుతూ అన్ని వర్గాలకు సముచిత స్థానం కల్పించడంలో మైనారిటీలకు కూడా లక్ష రూపాయల ఆర్థిక సాయం ప్రకటించడం సీఎం కెసిఆర్ మంచి మనసుకు నిదర్శనం అని కొనియాడారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలు గడపగడపకూ అందించాలన్నదే సీఎం కేసీఆర్ లక్ష్యం అన్నారు. తెలంగాణలో టిఆర్ఎస్ ప్రభుత్వంలో ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉన్నారని, వచ్చే ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీని అఖండ మెజారిటీతో గెలిపించి, ముచ్చటగా మూడోసారి సీఎం గా కేసీఆర్ను చూసుకోవాలన్నారు.



# పోలింగ్ కేంద్రాల సమస్యలపై సమీక్ష

**ఏన్కూరు, జూలై 25(మనం న్యూస్):** పోలింగ్ కేంద్రాల సమస్యలపై మండల తహసీల్దార్ ఎండి ముజాహిద్ సమీక్షించారు. మంగళవారం మండల కేంద్రంలోని రైతు వేదికలో సర్పంచులు, ఎంపీటీసీలు, వివిధ రాజకీయ పార్టీల నాయకులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల పరిధిలోని అన్ని గ్రామాల్లో పోలింగ్ కేంద్రాల మార్పులు, చేర్పులను, సౌకర్యాలు వంటి వాటిపై చర్చించారు. ప్రతి గ్రామంలోని జనాభా, ఓటర్ల ప్రతిపాదికన వివరాలను సేకరించారు. అన్ని గ్రామ పంచాయతీలో పోలింగ్ కేంద్రాలు ఉండేవిధంగా చర్యలు తీసుకోనున్నట్లు, కొత్త మేడేపల్లి గ్రామంలో పోలింగ్ కేంద్రం ఏర్పాటును పైఅధికారుల దృష్టి తీసుకెళ్తానని తెలిపారు. అదేవిధముగా బూత్ లెవల్ ఏజెంట్ ల వివరాలను బుధవారం లోపు వరకు అందజేయాలని కోరారు. ఈ సమావేశంలో నయాబ్ తహశీల్దార్ టి.రవీందర్, బిఎల్ఓ సూపర్ వైజర్లు రమేష్, రాజశేఖర్, చంద్రకళ, మొయినుద్దీన్, బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు బి.సురేష్, బిజెపి పార్టీ అధ్యక్షులు ఎన్.రమేష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, తిమ్మారావుపేట ఎంపిటీసీ లచ్చిరాం, సిపిఎం పార్టీ మండల నాయకులు డి.నాగేశ్వరరావు, బీఎస్పీ పార్టీ అధ్యక్షుడు యంగల నరేష్ తదితరులు పాల్గొన్నారు.



# మానవ హక్కుల పై అవగాహనా సదస్సు

**మధిర, జూలై 25(మనం న్యూస్):** మధిర గ్రంథాలయంలో హ్యూమన్ రైట్స్ ఫౌండేషన్ మధిర డివిజన్ అధ్యక్షులు కోట వెంకట్ ఆధ్వర్యంలో మానవ హక్కుల అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హ్యూమన్ రైట్స్ ఫౌండేషన్, ఫౌండర్ బొడ్డపాటి దాసు, ఖమ్మం జిల్లా అడ్వైసర్ ఎం. యశోద, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కుంచం కృష్ణారావు, ఖమ్మం జిల్లా అధ్యక్షురాలు ఎనుముల రుక్మిణి , తదితరులు పాల్గొని మానవ హక్కులు, వినియోగదారుల హక్కుల, సమాచార హక్కుల, చట్టాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమానికి గ్రంథాలయ పాఠకులు పాల్గొన్నారు మధిర లైబ్రరీ నాగలక్ష్మి మాట్లాడుతూ సమాజానికి ఉపయోగపడే చట్టాలపై అవగాహన కల్పించిన హ్యూమన్ రైట్స్ ఫౌండేషన్ వారిని అభినందించారు.

# నిరుపేద వైద్య విద్యార్థికి ఆర్థిక చేయూత





**ఖమ్మం, జూలై 25 (మనం న్యూస్) :** ఖమ్మం నగరం రమణ గుట్ట నివాసి కొట్టె నాగేశ్వర్ రావు, రాణి ల పెద్ద కుమారుడు కొట్టె గోపి కష్టపడి చదివి నీట్ ద్వారా సీటు సంపాదించి ప్రస్తుతం చెన్నైలోని వెల్లూర్ లో ఎంబీబీఎస్ 4వ సంవత్సరం చదువు చున్నాడు. రోజా సుతారి పనికి పోతే తప్ప పూటగడవని పరిస్థితి. ఏమి చేయాలో తెలియని పేద తల్లిదండ్రులకు దయార్ద హృదయులు రాజకుమారి తల్లీ పిల్లల ఆసుపత్రి డాక్టర్స్ దంపతులు డాబాబూ రత్నాకర్, స్వర్ణకుమారి చేయూతనందించారు. 50 వేల రూపాయల ఆర్థిక సహాయం అందించి ఆశీర్వదించారు. ఈ మేరకు వైద్య దంపతులకు నిరుపేద కుటుంబం కృతజ్ఞతలు తెలిపింది.



# జిల్లా పరిషత్ సమావేశానికి హాజరైన తల్లాడ ఎంపీపీ

## విద్య,వైద్య,ఆరోగ్య సమస్యలపై చర్చ

**తల్లాడ జూలై 25, (మనం న్యూస్):** ఖమ్మం జిల్లా ప్రజా పరిషత్ కార్యాలయంలో మంగళవారం జరిగిన సర్వసభ్య సమావేశానికి తల్లాడ ఎంపీపీ దొడ్డ శ్రీనివాసరావు హాజరైనారు..జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్ రాజు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో జిల్లాలో వివిధ మండలాల నుండి ఎంపీపీలు,జడ్పిటిసిలు, జిల్లాస్థాయి ప్రజాప్రతినిధులు, పాల్గొన్నారు..కార్యక్రమంలో పలు అంశాలపై చర్చ జరిగిగా ఎంపీపీ దొడ్డ శ్రీనివాసరావు మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా విస్తారంగా కురుస్తున్న వర్షాల కారణంగా తలెత్తే సమస్యలను ముఖ్యంగా ఆరోగ్యపరమైన సమస్యలను ముందస్తుగా ఒక యాక్షన్ ప్లాన్ రూపొందించి ఎటువంటి అనర్థాలు జరగకుండా ఉండేలా వైద్య సిబ్బంది చర్యలు తీసుకోవాలని, ముఖ్యంగా విద్యా,వైద్యం,ఆరోగ్యం పై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. అంతేకాకుండా గ్రామాలలో పారిశుద్ధ్య సమస్యలపై ప్రతివారం మండల కేంద్రాలలో వైద్య సిబ్బందితో ప్రత్యేక సమీక్ష జరిపించి జిల్లా కేంద్రానికి నివేదికలు అందించాలని తెలిపారు. మండల కేంద్రాలలో జరిగే ఈ సమావేశాలకు జిల్లా యంత్రాంగం సహకరించాలని ఈ సందర్భంగా ఆయన కోరారు..



# పలు కార్యక్రమాల్లో పాల్గొన్న కొండూరు సుధాకర్

**సత్తుపల్లి టౌన్, జులై 25 ( మనం న్యూస్ ):** సత్తుపల్లి లోని జవహర్ నగర్ నివాసులు ఎస్ బి ముజహిద్ ని, బేతుపల్లి గ్రామానికి చెందిన పుచ్చకాయల రవి ని పొంగులేటి బలపరిచిన కాంగ్రెస్ అభ్యర్థి కొండూరు సుధాకర్ పరామర్శించారు. అనంతరం సత్తుపల్లి లోని గుడిపాడు నివాసులు రేగుల మురళి, జ్యోతి కుమారుడు జీవన్ కుమార్ భారసాల కార్యక్రమానికి హాజరైన చిన్నారిని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో మలిరెడ్డి పూర్ణ చంద్ర రెడ్డి , కౌన్సిలర్ మౌలాలి, నాని , వీర బాబు , బాబురావు ,షఫీ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలిః ఎస్ఐ



**తిరుమలాయపాలెం, జూలై 24(మనం న్యూస్):** రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాల కారణంగా ప్రజలు అందరూ అప్రమత్తంగా ఉండాలని ఎస్ఐ వరాల శ్రీనివాస్ సూచించారు. చెరువుల , కుంటల దగ్గర చేపలు పట్టడానికి వెళ్లకూడదని, వర్షం పడేటప్పుడు కరెంటు స్తంభాల దగ్గర చెట్ల దగ్గర నిలబడకూడదని సూచించారు. పిల్లలను జాగ్రత్తగా చూసుకోవాలి కరెంటు స్తంభాలు పట్టుకోవద్దని చెప్పాలన్నారు. వర్షాలు భారీగా కురుస్తున్నప్పుడు రోడ్లపై వాహనాలు అతివేగంగా వెళ్లొద్దని అన్నారు వాహనాలు అదుపుతప్పి ఆపద వస్తుందని తెలిపారు.

## సిపిఎం ఆధ్వర్యంలో మోడీ దిష్టిబొమ్మ దగ్ధం

**సత్తుపల్లి టౌన్, జులై 25 ( మనం న్యూస్ ):** మణిపూర్ రాష్ట్రంలో ఆదివాసి మహిళలపై వరుసగా జరుగుతున్న దాడులు ఖండిస్తూ సిపిఎం సత్తుపల్లి పట్టణ కమిటీ ఆధ్వర్యంలో పాత బస్టాండ్ సెంటర్లో ప్రధాని నరేంద్ర మోడీ



దిష్టిబొమ్మ దగ్ధం చేశారు. ఈ కార్యక్రమం సందర్భంగా సిపిఎం పట్టణ కార్యదర్శి రావుల రాజబాబు, మోరంపూడి పాండురంగారావు లు మాట్లాడుతూ మణిపూర్ రాష్ట్రంలో ఆదివాసి మహిళలపై జరుగుతున్న అగత్యాలను చూస్తూ మాట్లాడకుండా మౌనం వహిస్తున్న ప్రధాని నరేంద్ర మోడీ మణిపూర్ రాష్ట్ర ముఖ్యమంత్రి బీరేన్ సింగ్ లు తక్షణమే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి తక్షణమే దోషులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కొలికపోగు సర్వేశ్వరరావు, రమేష్ , బడే మియా, సైదా, వలి, వెంకటేష్, వెంకటేశ్వరరావు, చంద్రం, బుడే, రవి, కిరణ్, రాము, శ్రీను, వెంకట్రామయ్య తదితరులు పాల్గొన్నారు.

## పరిసర ప్రాంతాలను శుభ్రంగా ఉంచుకోవాలిః ఎంపీఓ

**దమ్మపేట, జూలై 25(మనం న్యూస్) :** మండలంలోని పట్వారి గూడెం గ్రామంలో ఎంపీ ఓ రామారావు, కార్యదర్శి తాతనేని వేణుగోపాల్ ఆధ్వర్యంలో స్థానిక అంగన్వాడీ కార్యకర్తలతో డ్రై డే ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీ ఓ రామారావు మాట్లాడుతూ ప్రజలందరూ



పరిసర ప్రాంతాలను శుభ్రంగా ఉంచుకోవాలని, నీటి నిల్వలు లేకుండా చూసుకోవాలని, పనికిరాని వస్తువులను దూరంగా పారేయాలని ఆయన సూచించారు. పరిసర ప్రాంతాల్లో ఇంటి ఆవరణలో నీటి నిల్వ ఉన్నట్లయితే దోమలు తయారై అనేక వ్యాధులు కు గురవుతారని తద్వారా డెంగీ మలేరియా వంటి అంటువ్యాధులు వ్యాపిస్తాయని ఆయన తెలియజేశారు. దీనిపై ప్రతి ఒక్కరు అప్రమత్తంగా ఉండి సీజనల్ వ్యాధుల నుండి రక్షించుకోవాలని ఆయన తెలియజేశారు. అలాగే నీటి నిల్వ ఉన్న ప్రాంతాల్లో బ్లీచింగ్ చల్లించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు అంగన్వాడీ కార్యకర్తలు ఆశ వర్కర్లు తదితరులు పాల్గొన్నారు

## పంచాయతీరాజ్ కమిషనర్‌ను కలిసిన జెడ్పీటిసి కామిరెడ్డి శ్రీలత

**బూర్గంపహాడ్, జూలై 25 (మనం న్యూస్):** పంచాయతీరాజ్ కమిషనర్ హనుమంత రామును జెడ్పీటిసి కామిరెడ్డి శ్రీలత తన కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. మండలంలో ఉన్న పలు సమస్యల గురించి ప్రస్తావించారు. ప్రత్యేకంగా రోడ్లు, డ్రైన్లు ఇతర సమస్యల గురించి వివరించారు. బూర్గంపహాడ్ మండల పరిధిలోని పలు గ్రామాల్లో డ్రైనేజ్ లు లేకపోవడంతో మురికి నీరు రహదారుల మీదకు రావడం వలన ప్రజలు చాలా ఇబ్బందులు పడుతున్నారని, దీని వలన పలు



అనారోగ్యం పాలవుతున్నారని ఆమె తెలిపారు. ఈ విషయాన్ని దృష్టిలో పెట్టుకుని డ్రైనేజీలు రోడ్లు మంజూరు చేయాలని కోరారు. ఈ విషయంలో కమిషన్ సానుకూలంగా స్పందించారు.

## దమ్మపేటలో జలగం వెంకట్రావు అభిమానుల సందడి

**దమ్మపేట, జూలై 25(మనం న్యూస్):** జలగం వెంకట్రావు కోర్టు తీర్పుతో తిరిగి ఎమ్మెల్యేగా ఎన్నికైన సందర్భంగా దమ్మపేట గ్రామంలో వెంకట్రావు అభిమానులు సందడి చేశారు. ముందుగా చిన్నంశెట్టి వారి బజార్ నుండి స్థానిక బాలాజీ



థియేటర్ వరకు ర్యాలీగా వెళ్లి బాణాసంచా కాల్చి మిఠాయిలు పంచుకున్నారు. అలాగే జలగం వెంకటరావు నాయకత్వం వర్ధిల్లాలంటూ నినాదాలతో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చిన్న శెట్టి సత్యనారాయణ, కోటగిరి రామకృష్ణ, జలగం సుధాకర్, బోయిన రామకృష్ణ, పాక నాటి శ్రీనివాసరావు, మహాదేవ నరసింహాచారి, సత్యనారాయణ చారి, చిన్న శెట్టి శశి, వెంకటరావు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# విమర్శలు కాదు అభివృద్ధి మా లక్ష్యం

### ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య

### నియోజకవర్గం వ్యాప్తంగా 1000 కోట్ల రూపాయల అభివృద్ధి పనులు

**సత్తుపల్లి, జూలై 25(మనం న్యూస్) :** ప్రతిపక్షంలో ఉండి విమర్శలు చేయడం సులభం కానీ విమర్శలు చేయటం మా లక్ష్యం కాదు అభివృద్ధి మా లక్ష్యంగా పనిచేస్తామని నియోజకవర్గ వ్యాప్తంగా ఇప్పటికే వెయ్యి కోట్ల రూపాయల నిధులతో అభివృద్ధి పనులు శరవేగంగా జరుగుతున్నాయని, ఇది నియోజకవర్గ వ్యాప్తంగా జరిగిన అభివృద్ధిని ఆత్మీయ సమ్మేళల వేదికగా కరపత్రాలు ముద్రించి



అందజేసి అభివృద్ధి లో ప్రజలకు జవాబుదారీగా ఉన్నామని ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య అన్నారు. సత్తుపల్లి పట్టణంలో వంద పడకల ఆసుపత్రి పెనుబల్లి, కల్లూరు, 50 పడకల ఆసుపత్రులతోపాటు పట్టణంలో నూతన లైబ్రరీ నిర్మాణం, ప్రతి గ్రామ గ్రామంలో సిసి రోడ్ల నిర్మాణం, జరుగుతుంటే ప్రతిపక్ష నాయకులు కళ్ళకు కనబడటం లేదని ప్రశ్నించారు, ఇటీవల విడుదలైన 25 కోట్ల రూపాయల నిధులతో మంజూరైన నర్సింగ్ కళాశాల ఈ సంవత్సరం నుంచే ప్రారంభించినట్లు దీనిద్వారా ఎస్సీ ఎస్టీ బీసీ విద్యార్థినిలకు ఈ ప్రాంత వాసులకు ఒక వరంగా మారనుందని, ఇటీవల మంజూరైన పాలిటెక్నిక్ కళాశాల కు అన్ని అనుమతులు పొంది తరగతులు నిర్వహించుకునే ఏర్పాట్లు చేస్తున్నట్లు ఈ సందర్భంగా ఆయన తెలిపారు, వీటితోపాటు 34. కోట్ల 15 లక్షల రూపాయ నీదులతో పెనుబల్లి ,కల్లూరు, తల్లాడ, వేంసూరు, సత్తుపల్లి, మండలాల్లో మరికొన్ని అభివృద్ధి పనులు చేపట్టనున్నట్లు, పాలిటెక్నిక్ కళాశాల, బీఎస్సీ నర్సింగ్ కళాశాల మంజూరి పట్ల ముఖ్యమంత్రి కేసీఆర్ కి ఆరోగ్య శాఖ మంత్రి హరీష్ రావుకు ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య కృతజ్ఞతలు తెలియజేశారు, సింగరేణి నిధులతో నియోజకవర్గ వ్యాప్తంగా అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టినట్లు, ప్రతిపక్ష నాయకులు సోషల్ మీడియా వేదికగా సింగరేణి నిధులు దుర్వినియోగం అయినట్లు విష ప్రచారంలో వాస్తవం లేదని సింగరేణి నిధులు విషయంలో ప్రతి రూపాయి జవాబిదారిగా ఉంటుందని ఈ సందర్భంగా ఆయన అన్నారు, త్వరలో నియోజకవర్గ వ్యాప్తంగా ఎస్సీ ఎస్టీ బీసీ వర్గాల అభివృద్ధి లక్ష్యంగా 85 కమ్యూనిటీ హాల్ లో నిర్మాణం చేపడుతున్నట్లు ఆయన తెలిపారు, ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ కూసం పొడి మహేశ్, గ్రంధాలయ చైర్మన్ కొత్తూరు ఉమామహేశ్వరరావు, ఆత్మ కమిటీ చైర్మన్ వనమా వాసు, సొసైటీ చైర్మన్ చల్లగుళ్ళ కృష్ణయ్య, ఎంపీపీలు దొడ్డ హైమావతి, లక్కినేని అలేఖ్య, జడ్పిటిసి సభ్యులు కూసం పూడి రామారావు, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు మోనార్క రఫీ, బీఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి మల్లూరు అంకం రాజు, వార్డ్ కౌన్సిలర్లు అద్దంకి అనిల్, చాంద్ బాషా, మేకల నరసింహారావు, కంటే అప్పారావు, పలువురు బీఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు,...

## సత్తుపల్లికి ప్రభుత్వ నర్సింగ్ కళాశాల మంజూరు

### జి.ఓ జారీ చేసిన ప్రభుత్వం

### ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలిపిన ఎంఎల్‌ఏ సండ్ర

**సత్తుపల్లి టౌన్, జూలై 25(మనం న్యూస్) :** కాళోజీ నారాయణరావు యూనివర్శిటీ ఆఫ్ హెల్త్ సైన్సెస్, వరంగల్ నుండి అఫిలియేషన్ పొంది, అరవై సీట్ల ఇన్టేక్ కెపాసిటీతో నాలుగు సంవత్సరాల బి.ఎస్సీ నర్సింగ్ డిగ్రీ కోర్సును సత్తుపల్లిలో ప్రారంభించడానికి ప్రభుత్వం అనుమతులు జారీ చేసినట్లు ఎంఎల్‌ఏ సండ్ర వెంకటవీరయ్య తెలిపారు. ప్రభుత్వ నర్సింగ్ కళాశాల ఏర్పాటుతో నర్సింగ్ విద్యతోపాటు ఉన్నతమైన వైద్యం, సదుపాయాలు, సత్తుపల్లి వైద్యరంగంలో మరో ముందడుగు వేస్తుందని ఎమ్మెల్యే హర్షం వ్యక్తం చేసారు. ఈ మేరకు సీఎం కేసీఆర్, వైద్య ఆరోగ్యశాఖ మంత్రి హరీష్ రావులకు మంత్రి కృతజ్ఞతలు తెలిపారు. ఎన్నో ఏళ్లగా అతి చిన్న దశలో ఉన్న సత్తుపల్లి ప్రభుత్వ హాస్పటల్ 100 పడకలగా ముఖ్యమంత్రి కేసీఆర్ హయాంలో నిర్మాణం అవుతూ, నర్సింగ్ కాలేజ్ మంజూరుతో సత్తుపల్లిలో వైద్యరంగంలో విప్లవాతకమైన మార్పులు రానున్నాయని తెలిపారు. సత్తుపల్లిలో వైద్యరంగం అభివృద్ధితో పేద ప్రజలకు ఉన్నతమైన ఉచిత వైద్యం భరోసాని ఇస్తుందన్నారు. ప్రస్తుతం కొనసాగుతున్న డయాలసిస్ సేవలు కిడ్నీ బాధితులకు అందుబాటులో విశేష సేవలో అందిస్తున్నాయన్నారు.

# సిపిఎస్ ఉద్యోగులను ఓపిఎస్‌గా మార్చాలి

### పంచాయతీరాజ్ మినిస్టీరియల్ యూనియన్

**దమ్మపేట, జూలై 25(మనం న్యూస్) :** దమ్మపేట, అశ్వరావుపేట, ములకలపల్లి ఉద్యోగుల సర్వసభ్య సమావేశం అశ్వారావుపేటలోని మండల పరిషత్ సమావేశ మందిరంలో మంగళవారం జరిగింది. ఈ సమావేశంలో అధ్యక్షులు డి విద్యాధరరావు మాట్లాడుతూ సూపరిండెంట్ క్యాడర్ను గెజిటెడ్ చేయాలని, సిపిఎస్ ఉద్యోగులను ఓపిఎస్ ఉద్యోగులుగా మార్చాలని, పిఆర్‌సిని వెంటనే ప్రకటించాలని, ఉద్యోగుల



బదిలీలు ప్రమోషన్లు వెంటనే చేపట్టాలని, ఇంజనీరింగ్ లో పనిచేసే ఉద్యోగులను ఓడి కింద పరిగణించాలని కోరారు. అలాగే ట్రెజరీల్లో పెండింగ్లో ఉన్న బిల్లులు చెల్లించాలని, పలు రకాల ఉద్యోగుల సమస్యలు వెంటనే తీర్చాలని ప్రభుత్వాన్ని కోరుతూ యూనిట్ కార్యవర్గం తీర్మానించడం జరిగింది. ఈ కార్యవర్గ సమావేశంలో అశ్వారావుపేట యూనిట్ ఉద్యోగుల సంఘ అధ్యక్షులు విద్యాధర రావు, కార్యదర్శి శ్రీనివాసరావు,, కార్యవర్గ సభ్యులు మరియు జిల్లా పరిషత్తు ఉద్యోగుల సంఘ అధ్యక్షులు రాజేష్ మరియు చంద్రుగొండ యూనిట్ అధ్యక్షులు తాళ్లూరి రవి, ఇల్లందు యూనిటు అధ్యక్షులు శ్రీకాంత్ రెడ్డి , దమ్మపేట అశ్వరావుపేట ములకలపల్లి ఉద్యోగులు అందరూ ఈ సమావేశంలో పాల్గొన్నారు...

# మసీద్ రోడ్డు కి తాత్కాలిక మరమ్మతులు




**బూర్గంపహాడ్ జులై 25 (మనం న్యూస్):** బూర్గంపహాడ్ మండలం సారపాక గ్రామం లో గల మసీద్ రోడ్డుకు తాత్కాలిక మరమ్మతులు చేపట్టారు. చినుకు పడితే అంత బురద బురద అవుతుందని, స్కూల్ పిల్లలు, ఈ దారిపై ప్రయాణించే వాహనదారులు గ్రామ ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారని గ్రామపంచాయతీ ఈవో కి సమాచారం అందించారు. వెంటనే సారపాక మేజర్ గ్రామపంచాయతీ ఈవో మహేష్ వెంటనే స్పందించి ఐటిసి పిఎస్పీడీ నుండి వచ్చేటటువంటి (పిజి) చిప్స్ ను రోడ్డుపై వేయించి స్కూల్ పిల్లలకు వాహనదారులకు ఇబ్బంది కలగకుండా తాత్కాలిక మరమ్మతులు చేయించారు. సారపాక మసీద్ రోడ్డు ప్రజల నుండి ప్రాథమిక పాఠశాల విద్యార్థులు నుండి ఈవో మహేష్ ధన్యవాదములు తెలియజేశారు.

# మణిపూర్ ఘటనకు కేంద్రమే బాధ్యత వహించాలి

**భద్రాచలం, జూలై 25 (మనం న్యూస్) :** మణిపూర్ రాష్ట్రంలో ఆదివాసి తగలపై జరుగుతున్న అమానవీయమైన దాడులకు కేంద్ర ప్రభుత్వమే బాధ్యత వహించాలని, బిజెపి- ఆర్ఎస్ఎస్ అండతోనే ఈ దాడులు జరుగుతున్నాయని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు మచ్చ వెంకటేశ్వర్లు, సిపిఐ పట్టణ కార్యదర్శి ఆకోజ్ సునీల్ కుమార్ లు అన్నారు. పార్టీ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా మణిపూర్ లో జరుగుతున్న మారణ హోమానికి నిరసనగా సిపిఎం,సిపిఐ పార్టీల ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మ దహనం చేయడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి అధ్యక్షతన జరిగిన సభలో వారు మాట్లాడుతూ మణిపూర్ లో ఆదివాసీ తెగలకు చెందిన మహిళలపై జరుగుతున్న దాడులను,హింసను అరికట్టి భారతదేశ ఔన్నత్యాన్ని కాపాడాలని అన్నారు. మణిపూర్ రాష్ట్రంలో, కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి, ఆర్ఎస్ఎస్ అండదండలతోనే ఈ దాడులు జరుగుతున్నాయని విమర్శించారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం బి నర్సారెడ్డి జిల్లా కమిటీ సభ్యులు ఎం రేణుక పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు బి వెంకటరెడ్డి బండారు శరత్ బాబు వై వెంకట రామారావు పి సంతోష్ కుమార్ ఎన్ లీలావతి, పట్టణ కమిటీ సభ్యులు న్. నాగరాజు, సిపిఐ పట్టణ నాయకులు మా రెడ్డి శివాజీ, విశ్వనాథం, మా రెడ్డి గణేష్, పట్టణ నాయకులు డి సతీష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు...

# కేజీబీవీ జూనియర్ కళాశాలలో అడ్మిషన్లు ప్రారంభం : స్పెషలాఫీసర్ వి.పద్మ



**ఆళ్లపల్లి, జూలై 25 (మనం న్యూస్):** అనంతోగు గ్రామంలోని కేజీబీవీ జూనియర్ కళాశాలలో ఇంటర్ మొదటి సంవత్సరం చదివే విద్యార్థులకు ఎంపీసీ, బైబీసీ అడ్మిషన్లు జరుగుతున్నాయని కళాశాల స్పెషల్ ఆఫీసర్ వి పద్మ అన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎంపీసీ, బైపీసీ విద్యను అభ్యసించే విద్యార్థులకు ఒక్కో గ్రూపులో 40 సీట్లు మాత్రమే ఉన్నాయని పదో తరగతి ఉత్తీర్ణత సాధించిన మండలంలోని అన్ని కులాల, వర్గాల కు చెందిన విద్యార్థులు అడ్మిషన్ కొరకు ఒరిజినల్ సర్టిఫికెట్, కుల, ఆదాయ ధ్రువీకరణ పత్రాలు వెంట తీసుకొని రావాలని సూచించారు. ఆగస్టు 5వ తేదీ అడ్మిషన్లకు చివరి తేదీ కావున ఈ అవకాశాన్ని మండలంలోని విద్యార్థులతో పాటు ఇతర మండలాల విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

# ఎస్సీ కమ్యూనిటీ హాల్ పనులు నాణ్యంగా లేవని ఎమ్మెల్యేకు ఫిర్యాదు



**భద్రాచలం ,జూలై 25( మనం న్యూస్):** స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో భద్రాచల శాసనసభ్యులకు పొదెం వీరయ్య కు ఎస్సీ కమ్యూనిటీ హాల్ నిర్మాణ పనుల ఎనాణ్యత లేవని మాల మహానాడు జిల్లా అధ్యక్షులు అల్లాడి పౌల్ రాజ్ రాత పూర్వకంగా ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దళితుల కుటుంబాల్లో జరిగే వివిధ కార్యక్రమాల కోసం కమ్యూనిటీ హాల్ నిర్మాణం చేయడం జరుగుతుందని. కానీ ఆ నిర్మాణ పనులలో కాంట్రాక్టర్ చేపట్టిన పనులు ఒక్కటి కూడా నాణ్యత లేవని ,ఇటీవల పునాది గోడలు సైతం కూలిపోవడం జరిగిందని, అధికారులకు ఫిర్యాదు చేసినప్పటికీ ఎవరు కూడా స్పందించడం లేదని ఎమ్మెల్యే వీరయ్యకు తెలిపారు .

# మణిపూర్ ఘటనను ఖండిస్తూ విధులు బహిష్కరించిన న్యాయవాదులు




**ఇల్లందు, జూలై 25 (మనం న్యూస్):** ఇల్లందు బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మంగళవారం న్యాయవాదులు విధులు బహిష్కరించారు. ఈ సందర్భంగా బార్ అసోసియేషన్ అధ్యక్షులు మామిడి సత్య ప్రకాష్ మాట్లాడుతూ మణిపూర్ రాష్ట్రంలో మహిళలను వివస్త్ర చేసి ఊరేగించిన విషయంపై దేశవ్యాప్తంగా ఆందోళన జరుగుతున్న నేపథ్యంలో ఇల్లందు బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కోర్టులో న్యాయవాదులు విధులు బహిష్కరించిన అనంతరం నిరసన కార్యక్రమాన్ని ఏర్పాటు చేపట్టినారు. సేవ్ మణిపూర్ పీపుల్ అని నినాదాలతో మణిపూర్ లో రెండు తెగల మధ్య జరుగుతున్న హింసకాండలను దుశ్చర్యలను మహిళలపై జరుగుతున్న దాడులను అత్యాచారాలను ఖండిస్తూ నిరసన వ్యక్తం చేసినారు. మణిపూర్ రాష్ట్రం, కేంద్ర, ప్రభుత్వాలు, మణిపూర్ లో శాంతి భద్రతల కట్టడి చేసి దాడులకు పాల్పడే నిందితులను వెంటనే శిక్షించి శాంతియుత వాతావరణం ఏర్పాటు చేయవలసిందిగా కేంద్ర , ఆ రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేసినారు లేని పక్షంలో మునుముందు ఆందోళన తీవ్రతరం చేస్తామని తెలిపినారు. ఈ కార్యక్రమంలో ఇల్లందు బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ మామిడి సత్య ప్రకాష్, జాయింట్ సెక్రెటరీ కీర్తి కార్తిక్, ట్రెజరర్ కె. ఉమేశ్వరరావు , సీనియర్ న్యాయవాదులు ఎన్. మల్లికార్జునరావు, దంతాల ఆనంద్, తాడూరి మహేశ్వరరావు, పప్పుల గోపీనాథ్ ,ఎస్ కే. యం డి. పాష , జున్ను ఐలయ్య, ఎండి. కాసిం, ఎస్డి .రబ్బాని, ఎం .వీరేంద్ర మహిళా న్యాయవాదులు నిరోషా తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి కాంట్రాక్టు కార్మికులకు సకాలంలో వేతనాలు చెల్లించాలి

## ఎఐటియుసి రాష్ట సమితి సభ్యులు దేవరకొండ శంకర్




**ఇల్లందు, జులై 25 (మనం న్యూస్):** ఇల్లందు సింగరేణి కాంట్రాక్ట్ కార్మికుల వేతనాలు సకాలంలో అందించాలని ఏఐటీయూసీ రాష్ట్ర సమితి సభ్యులు దేవరకొండ శంకర్ మంగళవారం విడుదల చేసిన పత్రికా ప్రకటనలో సింగరేణి యాజమాన్యాన్ని డిమాండ్ చేశారు. సింగరేణి ఇల్లందు ఏరియాలో వివిధ రకాల కాంట్రాక్టు కార్మికులు విధులు నిర్వహిస్తున్నారు. వారికి సకాలంలో వేతనాలు అందేలా కంపెనీ వారు ఉత్తర్వులు జారీచేసినారు. దానికి విరుద్ధంగా సింగరేణి కాంట్రాక్టర్లు సకాలంలో వేతనాలు చెల్లించకుండా జాప్యం చేస్తున్నారని పేర్కొన్నారు. ఇల్లందు ఏరియాలో జేకె సివిల్, జేకె ఓసి,24 సివిల్, కొయగూడెం ఓసిపి నందు వివిధ పనులు కాంట్రాక్టు కార్మికులు నిర్వహిస్తున్నారని వారి వేతనాలు ప్రతినెల ఎడొవ తేదీలోగా చెల్లించాలి అని లెటర్ నేం.సిపిఆర్/పిఈఆర్/ఐఆర్/784 :6-07-2023 న సింగరేణి ఉత్తర్వులు జారీచేసింది. కాని దానికి భిన్నంగా కాంట్రాక్టర్లు చెల్లించకపోవడంతో పాటు కంపెనీ ఉత్తర్వులను ఉల్లంఘించి పదిహేను తేదీలొ ఇరవై తేదీలొ వేతనాలు కార్మికుల ఖాతాలో వేస్తున్నారని తెలిపారు. నేటి వరకు కొయగూడెం ఓసిపి లొ విధులు నిర్వహిస్తున్న హౌస్ కీపింగ్ కార్మికుల వేతనాలు సదరు కాంట్రాక్టర్ వేతనాలు చెల్లించలేదన్నారు. ఇకనైనా కంపెనీ ఉత్తర్వులను పాటిస్తూ కాంట్రాక్టర్లు కార్మికుల వేతనాలు ఏడొవ తేదీ లొపు వేతనాలు చెల్లించేలా సింగరేణి అధికారులు చూడాలని డిమాండ్ చేశారు..

# ఆగస్టు 12, 13, 14 తేదీల్లో పిడిఎస్‌యు రాష్ట విద్య, వైజ్ఞానిక శిక్షణ తరగతులు

## రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు పెద్దింటి రామకృష్ణ, నామాల ఆజాద్




**ఇల్లందు, జూలై 25 (మనం న్యూస్):** పిడిఎస్‌యు రాష్ట్ర విద్యా, వైజ్ఞానిక శిక్షణ తరగతులను ఆగస్టు 12,13,14 తేదీలలో ఇల్లందులో నిర్వహిస్తున్నట్లు ఆ సంఘం రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు పెద్దింటి రామకృష్ణ, నామాల ఆజాద్ తెలిపారు. ఇల్లందు ఎల్లన్న విజ్ఞాన కేంద్రంలో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ తెలంగాణలో కె.జి. నుండి పి.జీ. వరకు ఉచిత విద్య అందిస్తామని చెప్పిన ముఖ్యమంత్రి తొమ్మిది సంవత్సరాలుగా ప్రభుత్వ విద్యారంగాన్ని ధ్వంసం చేస్తూనే ఉన్నారన్నారు. రాష్ట్రంలో 26 వేల 62 ప్రభుత్వ పాఠశాలలలో ఉపాధ్యాయుల, మౌలిక వసతుల కొరత, పర్యవేక్షణ అధికారుల లేమి కొట్టొచ్చినట్టుగా కనిపిస్తోందన్నారు. 24వేల టీచర్స్ పోస్టులు, 33 జిల్లాలలో 26 జిల్లాలకు జిల్లా విద్యా శాఖ అధికారులు (డి.ఇ.వో.లు) 607 మండలాలలో 590 మండలాలకు ఎం.ఇ.వో. లు పోస్టులు భర్తీ చేయక ప్రభుత్వ విద్యారంగాన్ని నిర్వీర్యం చేస్తున్నారని వారు విమర్శించారు. రాష్ట్రంలోని 90శాతం ప్రాథమిక పాఠశాలలలో ఏకోపాధ్యాయ పాఠశాలలుగా మారాయని వారు ఆవేదన వ్యక్తం చేశారు. మన ఊరు – మన బడి పేరుతో ప్రచార ఆర్భాటం తప్ప ఆచరణ శూన్యం అని ప్రభుత్వ పాఠశాలలో మౌలిక వసతులు కల్పించాలని, మరమత్తులు చేయాలని డిమాండ్ చేశారు. ఇల్లందు గడ్డ వేదికగా చేసుకొని ఐక్య విద్యార్థి, ప్రజా ఉద్యమాలు నిర్మించాల్సిన వాస్తవాన్ని గుర్తిస్తూ పి డి ఎస్ యూ రాష్ట్ర విద్య వైజ్ఞానిక శిక్షణ తరగతులను విజయవంతం చేసి రాష్ట్ర విప్లవ విద్యార్థి సంఘాన్ని ముందుకు నడిపించాలని వారు కోరారు. ఈ సమావేశంలో పి డి ఎస్ యు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు కె.సంధ్య, ప్రధాన కార్యదర్శి కాంపాటి పృధ్వీ, ఉపాధ్యక్షులు రంగవల్లి జిల్లా నాయకులు గణేష్, సాయి, వంశీ, తరుణ్, తదితరులు పాల్గొన్నారు.

# 31 లోగా ఐటిఐ లో ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

**మణుగూరు, జూలై 25 (మనం న్యూస్) :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని ప్రభుత్వ ప్రైవేటు ఐటీలలో రెండో విడత ప్రవేశాల కోసం ఈ నెల 31 లోగా దరఖాస్తులు చేసుకోవాలని జిల్లా కన్వీనర్ మణుగూరు ప్రభుత్వ ఐటిఐ ప్రిన్సిపాల్ బడుగు ప్రభాకర్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. మణుగూరు ప్రభుత్వ ఐటిఐ లోని ఎలక్ట్రిషన్ లో 30, ఫిట్టర్ లో 14, డ్రాఫ్ట్ మెన్ సివిల్ 20, డీజిల్ మెకానిక్ 45, కంప్యూటర్ ప్రోగ్రామింగ్ అసిస్టెంట్ (కోప )44, సీట్లు ఖాళీగా ఉన్నాయి. అర్హత ఆసక్తి కలిగిన విద్యార్థులు ఈనెల 31 లోగా సమీపంలోని ప్రభుత్వ ఐటిఐ లో దరఖాస్తులు ఆన్లైన్ చేసుకోవడానికి ప్రత్యేక సౌకర్యం కల్పించినట్లు తెలిపారు. ఈ అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఠీఠీఠీ. జ్టీజ్టీజ్ఞుఞ్బిఞ్చ. జౌ౧.జ్టీ అనే వెబ్సైట్ లో దరఖాస్తు చేసుకోవచ్చును. ఇటీవల సప్లమెంటరీలో పదవ తరగతి పాస్ అయిన వారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. పూర్తి వివరాల కోసం 9440206990కు ఫోన్ చేసి తెలుసుకోవాలన్నారు.

# పాత కొత్తగూడెం పునరావాస కేంద్రాన్ని తనిఖీ చేసిన చైర్ పర్సన్ కాపు సీతాలక్ష్మి




**భద్రాద్రి కొత్తగూడెం, జూలై 25 (మనంప్రతినిధి) :** కొత్తగూడెం జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక ఆల ఆదేశానుసారం గత పదిరోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వానలకు పాత కొత్తగూడెంలోని శిథిలావస్థలో ఉన్న దాదాపుగా 35కు పైగా కుటుంబాల వారికి స్థానిక పాత కొత్తగూడెంలో ఉన్న తెలంగాణ స్కూల్ నందు పునరావాస కేంద్రాన్ని అన్ని సౌకర్యాలతో కొత్తగూడెం మునిసిపాలిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. పునరావాస కేంద్రాన్ని చైర్ పర్సన్ కాపు సీతాలక్ష్మి ఆకస్మికంగా తనిఖీ నిర్వహించారు. అక్కడ ఉన్నటువంటి కుటుంబాలతో సదుపాయాల గురించి అడిగి తెలుసుకున్నారు. స్వయంగా ఆమె భోజనాలు వడ్డించి అక్కడ ఉన్నటువంటి కుటుంబాలతో వారు కలిసి భోజనం చేశారు. అదేవిధంగా వైద్య సిబ్బందితో కూడా మాట్లాడి ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండి ఎటువంటి అనారోగ్య సమస్యలు తలెత్తకుండా వారికి అందుబాటులో ఉండాలని తెలిపారు. మునిసిపల్ అధికారులు కానీ పారిశుద్ధ్య సిబ్బంది కానీ వారికి సౌకర్యాలు కల్పించడలో ఎటువంటి అలసత్వం చేయరాదని ఆదేశించారు. ప్రభుత్వం ప్రకటించనున్న ఇళ్ల నిర్మాణంలో శిథిలావస్థలో ఇల్లులు ఉన్న నిరుపేద లబ్దిదారులకు వచ్చేవిధంగా తన వంతుగా కృషి చేస్తానని సీతాలక్ష్మి హామీనిచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్ కొడగాని పరమేష్ యాదవ్, కౌన్సిలర్లు కోలాపురి ధర్మరాజు, వేముల ప్రసాద్, అంబుల వేణుగోపాల్ , రుక్మాంగధర్ బండారీ తదితరులు పాల్గొన్నారు.

# హరితహారం మొక్కల పంపిణీ చేసిన చైర్ పర్సన్ కాపు సీతాలక్ష్మి



**భద్రాద్రి కొత్తగూడెం జూలై 25 (మనంప్రతినిధి) :** తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన హరితహారంలో భాగంగా మంగళవారం 6వ వార్డులో మునిసిపల్ చైర్ పర్సన్ కాపు సీతా లక్ష్మి ఇంటింటికీ 6 మొక్కల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పర్యావరణ పరిరక్షణకు మరియు వాతావరణ సమతుల్యతకు మొక్కల నాటడంతో పాటుగా వాటి సంరక్షణ కూడా చేపట్టే విధంగా ప్రజలందరినీ భాగస్వాములుగా చేయాలనే ఉద్దేశ్యంతో ఇంటింటికి మొక్కల పంపిణీ కార్యక్రమం గత 9 సంవత్సరాలుగా నిర్వహిస్తోందని, ఈ బృహత్తర కార్యక్రమంలో ప్రజలందరు పూర్తిగా వారి సహకారాన్ని అందించాలని, తద్వారా పట్టణంలోని ప్రతి వార్డు ప్రతి ఇల్లు పచ్చదనంతో ఉండేవిధంగా చూసుకోవాలని ఆమె అన్నారు. ప్రజలందరి సహకారంతో హరిత తెలంగాణ ఇప్పటికే పచ్చదనంతో పరమళిస్తుందని, జిల్లా కలెక్టర్ ఆదేశాలతో గతంలో చేపట్టిన హరితహారం కార్యక్రమం వల్ల కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల నుండి అవార్డులు సైతం అందుకొని కొత్తగూడెం మునిసిపాలిటీ ముందంజలో సాగుతోందని ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో మెప్మా (టిఎంసి) నాగయ్య, సిఓ శాంతన్ కుమార్, ఆర్ పి శిరీష, మరియు శానిటరీ ఇన్స్పెక్టర్ అశోక్ చౌహన్ పాల్గొన్నారు.

# గుమ్మడి నరసయ్య, కోరం కనకయ్యలపై తప్పుడు ఆరోపణలు



**ఇల్లందు, జూలై 25 (మనం న్యూస్):** మాజీ ఎంఎల్ఏ గుమ్మడి నర్సయ్య, జిల్లాపరిషత్ చైర్మన్ కోరం కనకయ్యపై తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని గిరిజనేత జెఏసి పేర్కొంది. గిరిజనేతరులు అనేక సంవత్సరముల నుండి ఏజెన్సీ ఏరియాలో గిరిజనులతో పాటుగా ఉంటున్నారని, వారి హక్కులను ఏజెన్సీ చట్టాల పరిధిలో పరిష్కరించాల్సిన బాధ్యత ప్రభుత్వాలపైన ఉందని, దరఖాస్తు చేసుకున్న వారందరికీ పట్టాలు పంపిణీ చేయాలని గుమ్మడి డిమాండ్ చేశారే తప్ప పల్లెత్తు మాట అనలేదన్నారు. ఏజెన్సీ చట్టాలకు వ్యతిరేకంగా ఎక్కడ కూడా మాట్లాడలేదని తెలిపింది.ఆదివాసి బిడ్డలపై నిరాధారమైన ఆరోపణలు చేస్తూ దిష్టిబొమ్మలను తగలబెట టడం బహిష్కరణ చేయడం అని పిలుపునివ్వడం అంటే ఆదివాసి ఆణిముత్యాలు అయిన మాజీ ఇద్దరు ఎమ్మెల్యేలను విమర్శించడం తగదని జనగం కోటేశ్వరరావు, కన్వీనర్శ్రీరామ్ కోటయ్య,మంచ రమేష్,పోటు రవి,పోషం వెంకటేశ్వర్లు,మోడెమ్ వెంకన్న,బండారి సత్యం,పుట్ట ఉపేందర్, సలహాదారులు బంధం నాగన్న, పులిగళ్ళ మాధవరావు,రాయల శ్రీనివస రావు. తదితరులు తెలిపారు.

# నిర్లక్ష్యంగా వాహనాలను నడిపే వారిపై చర్యలు

## జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ జి



**భద్రాద్రి కొత్తగూడెం, జూలై 25 (మనంప్రతినిధి) :** నిర్లక్ష్యంగా వాహనాలను నడుపుతూ రోడ్డు భద్రతా నియమాలను పాటించని వ్యక్తులపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ జి మంగళవారం ఒక ప్రకటనలో వెల్లడించారు. కొత్తగూడెం వన్ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో 2014 జూన్ 5వ తేదీన కారుకొండ రామవరం గ్రామానికి చెందిన కాకటి సీతారాములు అనే వ్యక్తి ద్విచక్ర వాహనంపై వెళుతూ, ఆర్అండ్ బీ అతిథి గృహం వద్ద లారీ ఢీ కొట్టడంతో ప్రాణాలను కోల్పోయాడు. ఈ విషయంలో మృతుని భార్య సరోజిని ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన ఒకటో పట్టణ పోలీసులు నిందితుడైన కర్ణాటక రాష్ట్రం, బీదర్ జిల్లాకు చెందిన లారీ డ్రైవర్ మస్తాన్ పై కేసు నమోదు చేసి చార్జిషీట్ దాఖలు చేశారు. సాక్షులను విచారించిన అనంతరం నేరం రుజువు కావడంతో సోమవారం ఫస్ట్ అడిషనల్ జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ ఏ సుచరిత నిందితుడికి 6 నెలలు జైలు శిక్ష మరియు రెండు వేల రూపాయల జరిమానా విధిస్తూ తీర్పును వెల్లడించారు. ప్రాసిక్యూషన్ తరపున వాదించిన పబ్లిక్ ప్రాసిక్యూటర్ బి విశ్వశాంతి, కోర్టు డ్యూటీ ఆఫీసర్ ఏ నరసింహారావులను ఈ సందర్భంగా ఎస్పీ అభినందించారు. మద్యం సేవించి వాహనాలను నడపుతూ,ర్యాష్ డ్రైవింగ్ చేస్తూ సామాన్య ప్రజానీకానికి ఇబ్బందులు కలిగించే విధంగా ఎవరైనా పోలీస్ వారికి పట్టుబడితే వారిపై కేసులు నమోదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఈ సందర్భంగా హెచ్చరించారు.

# సింగరేణి ఏరియా లెవెల్ 18 వ త్రేపాక్షిక భద్రత సమావేశం

## – కార్మికుల భద్రత అత్యంత ప్రాధాన్యం

## –డిప్యూటీ డైరెక్టర్ జనరల్ ఆఫ్ మైన్స్ సేఫ్టీ భూషణ్ ప్రసాద్ సింగ్



**భద్రాద్రి కొత్తగూడెం, జూలై 25 (మనంప్రతినిధి) :** రుద్రంపూర్ ఆర్ సి ఓ ఏ క్లబ్ లో మంగళవారం ఏరియా లెవెల్ త్రేపాక్షిక భద్రత సమావేశం సెంట్రల్ జోన్ హైదరాబాద్ డిప్యూటీ డైరెక్టర్ జనరల్ ఆఫ్ మైన్స్ సేఫ్టీ (డివైడిజిఎంఎస్) భూషణ్ ప్రసాద్ సింగ్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముందుగా గని ప్రమాదాలలో మరణించిన ఉద్యోగుల ఆత్మ శాంతి కోసం రెండు నిమిషాలు మౌనం పాటించారు. అనంతరం రక్షణ ప్రతిజ్ఞ చేసారు. అనంతరం గత రక్షణ త్రైపాక్షిక సమావేశంలో ప్రతిపాదించిన తీర్మానాలు, అమలైన అంశాలపై సమీక్షించారు. రక్షణ చర్యలు ప్రమాదాలు నివారణకు తీసుకుంటున్న చర్యలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా అధికారులు వివరించారు. డివైడిజిఎంఎస్ రక్షణను మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని తెలియజేసారు. మరియు రక్షణపై పూర్తి స్థాయిలో చర్యలు చేపట్టిన తర్వాతే ఉత్పత్తిపై దృష్టి సారించాలన్నారు. అనంతరం కొత్తగూడెం ఏరియాలోని అన్ని యూనియన్ ప్రతినిధులు మరియు అధికారులు కొత్తగూడెం ఏరియాలో రక్షణ పై తీసుకుంటున్న చర్యల గూర్చి మరి ఇకపై తీసుకోవాల్సిన చర్యలను గూర్చి చర్చించారు. ఈ కార్యక్రమంలో ఉమేష్. యం సవర్కర్ డైరెక్టర్ ( మైనింగ్ ), ఎస్ ఆనంద్ వాల్ (ఎలక్ట్రికల్), ఎస్. జి. బైసారే, డైరెక్టర్(మెకానికల్), డాక్టర్ జార్జ్ జాన్, ఇన్స్పెక్టర్ ఆఫ్ మైండ్స్ (ఓహెచ్), కమలేష్ కుమార్ వర్మ డిప్యూటీ డైరెక్టర్ (మైనింగ్), సనత్ కుమార్ పి డిప్యూటీ డైరెక్టర్ (మైనింగ్), దిలీప్ కుమార్ డిప్యూటీ డైరెక్టర్ (మెకానికల్), రాజీవ్ హోమ్ ప్రకాష్ వర్మ డిప్యూటీ డైరెక్టర్ (ఎలక్ట్రికల్) గౌరవ్ లద్ద డిప్యూటీ డైరెక్టర్ (ఎలక్ట్రికల్) సింగరేణి డైరెక్టర్ (పి అండ్ పి) జి. వెంకటేశ్వర్ రెడ్డి, జిఎం సేఫ్టీ కే. గురవయ్య, కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్, ఏం షాలెంరాజు, జిఎం సేఫ్టీ కొత్తగూడెం రీజియన్ జె కుమారస్వామి యూనియన్ ప్రతినిధులు ఎండి.రజాక్, కే.రాములు, కే.ఆల్బర్ట్, వి. శ్రీనివాస్, వై. ఆంజనేయులు, శ్రీరంగ పవన్ కుమార్, మరియు అన్ని గనుల వర్క్ మై ఇన్స్పెక్టర్ ఏజెంట్లు మేనేజర్లు గ్రూప్ ఇంజనీర్లు సేఫ్టీ ఆఫీసర్లు ఫిట్ ఇంజనీర్లు ఎలక్ట్రికల్ సేఫ్టీ ఆఫీసర్లు పాల్గొన్నారు.




# గ్రామ పంచాయతీ కార్మికుల డిమాండ్ లను పరిష్కరించాలి

**ఆళ్లపల్లి జూలై 25 (మనం న్యూస్):** గ్రామపంచాయతీ కార్మికుల నిరవధిక సమయంలో భాగంగా మంగళవారం ఆళ్లపల్లి గ్రామపంచాయతీ కార్యాలయం నుండి బస్టాండ్ సెంటర్ వరకు నిరసన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ పంచాయతీ కార్మికులు చేపట్టిన ర్యాలీలో స్థానిక వైస్ ఎంపీపీ రేసుల ఎల్లయ్య పాల్గొని వారు మాట్లాడుతూ గ్రామపంచాయతీ కార్మికుల పై ప్రభుత్వం చిన్న చూపు సరికాదన్నారు, ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి గ్రామ పంచాయతీ కార్మికుల జీతాలను పెంచుతూ, ఉద్యోగ భద్రత కల్పించాలని, ఇన్సూరెన్స్, ప్రమాద బీమా వర్తించేలా చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు, ఈ కార్యక్రమంలో స్థానిక కార్మికుల సంఘం అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు పరమ ప్రభుదాస్, మల్కాపురి శేఖర్, కీసరి కన్నయ్య, చంద్రబాబు, ముసలయ్య, అనసూయ, వెంకటేశ్వర్లు, చలపతి ,కుమారి, సువార్త, ప్రమీల, సమ్మయ్య, నరసయ్య, కృష్ణ, రాంబాబు, తదితరులు పాల్గొన్నారు.



# కలెక్టర్ కు, ఐటిడిఏ పిఓకు శుభాకాంక్షలు తెలిపిన జెడ్పీ చైర్మన్

**భద్రాద్రి కొత్తగూడెం జూలై 25 (మనంప్రతినిధి) :** ఇటీవల నూతనంగా భాద్యతలు చేపట్టిన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అలను భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పరిషత్ చైర్మన్ కోరం కనకయ్య మంగళవారం మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఇటీవలే నూతనంగా భద్రాచలం ఐటీడీఏ ప్రాజెక్టు ఆఫీసర్ గా బాధ్యతలు స్వీకరించిన ప్రతీక్ జైన్ ను మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి, శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు.

# ఏజెన్సీ గ్రామాల్లో కాలి నడకన వెళ్లి ఆరోగ్య సలహాలు

## పలు గ్రామాల్లో ఆరోగ్య శిబిరాలు ఏర్పాటు



**చర్ల జులై 25 (మనం న్యూస్ ):** చర్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని క్రాంతి పురం, కొత్తపల్లి, దండుపేట గ్రామాలలో డాక్టర్ శ్రీధర్, డాక్టర్ ఆశల ఆధ్వర్యంలో ఆరోగ్య శిబిరాలు నిర్వహించడం జరిగినది.క్రాంతి పురం గ్రామంలో డాక్టర్ శ్రీధర్ కాలినడకన వాగులు దాటి ఇంటింటికి వెళ్లి నిలువ నీరు ఉండటం వలన దోమలు వృద్ధి చెందే అవకాశం ఉందని తెలియజేస్తూ ప్రతి మూడు రోజులకు ఒకసారి వర్షం పడిన నీరు నిలువ ఉంచిన నీటిలో దోమలు గుడ్లు పెట్టే అవకాశం ఉన్నందున ఆ నీటిని పారవేసి కొత్త నీటిని పట్టుకోవాల్సిందిగా తెలియజేయడమైనది. అలాగే గ్రామంలోని గర్భవతి ఇంటిని సందర్శించినప్పుడు ఆరోగ్య పరిస్థితి ఏ విధంగా ఉంది ఐరన్ మాత్రలు వేసుకుంటున్నరా లేదా మా సిబ్బంది గృహ సందర్శన చేస్తున్నారా లేదా అనే విషయాలు అ డ´ గ´ డ´ ం జరిగింది.తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి తెలియజేశారు.వర్షాకాల సమయంలో కాచి చల్లార్చిన నీళ్లు తాగవలెనని వేడివేడి ఆహార పదార్థాలు తినవలెను దోమ కాటు నుండి రక్షించుకొనుటకు దోమతెరలు వాడవలనని ఆరోగ్య విద్యా బోధన చేయటం జరిగినది. ఈ కార్యక్రమంలో డాక్టర్ శ్రీధర్ సిహెచ్ఓ రామలక్ష్మి ,డి.వై. ఎమ్.పి. ఓ.ముత్యాల రావు,హెచ్ ఈ ఓ వేణుగోపాలకృష్ణ సూపర్వైజర్లు పుష్పావతి,ప్రసాద్, వైద్య సిబ్బంది పాల్గొన్నారు



# మణిపూర్ హింస కార్పొరేట్ల కోసమే.. : సిపిఎం




**చర్ల, జూలై 25: (మనం న్యూస్)** : సహజ వనరులను కార్పొరేట్లకు దోచిపెట్టే కుట్రలో భాగంగానే మణిపూర్లో హింసను బిజెపి ప్రభుత్వం ప్రోత్సహిస్తుందని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు రేపాకుల శ్రీనివాస్ విమర్శించారు, మణిపూర్ లో హింసను వెంటనే అరికట్టాలనీ, సాదారణ పరిస్థితులను కల్పించాలని కోరుతూ సిపిఎం కార్యాలయం నుంచి అంబేద్కర్ సెంటర్ వరకు ప్రదర్శన చేపట్టారు. అనంతరం కారం నరేష్ అద్యక్షతన జరిగిన సభలో ఆయన మాట్లాడుతూ 30 లక్షల జనాభా ఉన్న అంతర్జాతీయ సరిహద్దు గల రాష్ట్రంలో హింసను నివారించలేని డబుల్ ఇంజిన్ సర్కారు ఎందుకని ప్రశ్నించారు. కార్పొరేట్, ఆర్ఎస్ఎస్ శక్తులు మణిపూర్ రాష్ట్రంలో ఆధిపత్య భావజాల శక్తులకు కొమ్ముకాస్తూ హింసను ప్రోత్సహిస్తున్నాయని విమర్శించారు. బీజేపీ మతతత్వ, కార్పొరేట్ విధానాలకు వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా పెద్ద ఎత్తున పోరాటం చేయాల్సిన అవసరం ఉందని నొక్కి చెప్పారు.సిపిఎం మండల కార్యదర్శి కారం నరేష్ మాట్లాడుతూ మణిపూర్ ఘటనకు బాధ్యులపై చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా నాయకులు యాసా నరేష్, సత్రపల్లి సాంబశివరావు, తాళ్లూరి క్రిష్ణ, మండల కమిటీ సభ్యులు మచ్చ రామారావు, పొడుపుగంటి సమ్మక్క, బందెల చంటి,పామర్ బాలాజీ, నరేంద్ర,షారోని, వరలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# మైనార్టీలను గుర్తించిన కేసీఆర్



**బూర్గంపహడ్, జూలై 25(మనం న్యూస్) :** మైనార్టీలకు అన్ని విధాలుగా అండగా ఉంటూ తమని గుర్తించింది సీఎం కేసీఆర్ అని బూర్గంపహాడ్ మండల మైనార్టీ అధ్యక్షులు సాదిక్ పాషా అన్నారు. ఈ మేరకు మంగళవారం మండల కేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మైనార్టీల సభలో బూర్గంపహాడ్ బిఆర్ఎస్ పార్టీ టౌన్ అధ్యక్షులు సోహెల్ పాషా మాట్లాడుతూ రాష్ట్రంలో మైనార్టీలను కూడా ప్రత్యేకంగా గుర్తించి షాదిముబారక్ లను,రంజాన్ పండుగను పురస్కరించుకొని రంజాన్ కానుకలను అందించడమే కాక మైనార్టీలకు లక్ష రూపాయల 'బందు' కార్యక్రమంతో ఇచ్చే రుణాన్ని బ్యాంక్ లింకేజీ అనే సమస్య లేకుండా అందజేయాలని రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీచేయడాన్ని హర్షిస్తూ సీఎం కేసీఆర్ కి రుణపడి ఉంటాము అని అయన అన్నారు.ఈ కార్యక్రమంలో ఎంఎ సత్తార్,ఎండి షహబాజ్,ఎస్.కె ఖయ్యూం,ఎండి శోకత్ అలీ,ఎండి అమీర్ పాష,ఎస్కె ఆసిఫ్ పాల్గొన్నారు.

# వనమాపై అనర్హత వేటు

(మొదటి పేజీ తరువాయి)

కోర్టులు పాక్షికంగా పనిచేసిన సందర్భం, ఇతరత్రా కారణాలతో ఈ కేసు సుదీర్ఘకాలంగా నడిచి చివరకు మంగళవారం వనమాను అనర్హుడిగా ప్రకటిస్తూ, 5 లక్షల రూపాయల జరిమానా విధిస్తూ హైకోర్టు తన తీర్పు వెలువరించింది. కాగా కాంగ్రెస్ పార్టీ నుండి విజయం సాధించిన వనమా టిఆర్ఎస్ లో చేరి ప్రస్తుతం బిఆర్ఎస్ ఎంఎల్ఏగా కొనసాగుతున్నారు. ఎన్నికల సంఘానికి సమర్పించిన అఫిడవిట్ లో తప్పుడు వివరాలు సమర్పించారని, తనపై వేసిన పిటిషన్ ను డిస్మిస్ చేయాలని వనమా హైకోర్టును ఆశ్రయించారు. కానీ అప్పటి న్యాయమూర్తి జస్టిస్ అభిషేక్ రెడ్డి వనమా అభ్యర్థినతో ఏకీభవించలేదు. దీంతో ఈ వ్యవహారం సుప్రీం వరకు వెళ్ళింది. సుప్రీం కోర్టు న్యాయమూర్తి జస్టిస్ చంద్రచూడ్ 2021 నవంబర్ లో కేసును విచారించి, ఈ కేసు విషయమై తెలంగాణా హైకోర్టునే ఆశ్రయించాలని ఆదేశించారు. తిరిగి ఈ కేసు తెలంగాణ హైకోర్టులో విచారణకు వచ్చింది. చివరకు మంగళవారం వెలువరించిన తీర్పులో 2018 ఎన్నికలలో వనమా చేతిలో ఓటమి చవిచూసి రెండవ స్థానంలో నిలిచిన కొత్తగూడెం మాజీ ఎంఎల్ఏ జలగం వెంకటరావును 2018 నుండి ఎంఎల్ఏగా పరిగణించాలని, తీర్పు వెలువడిన సమయం నుండి వనమా ఎంఎల్ఏ గా అనర్హుడని స్పష్టం చేసింది. తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలకు కేవలం 4 నెలల సమయమే ఉన్న ఈ తరుణంలో హైకోర్టు తీర్పు తెలంగాణ రాష్ట్రంలో సంచలనం సృష్టించింది. ఇదిలా ఉండగా 2018 నుండి ఎంఎల్ఏ హోదా అనుభవించిన వనమా ప్రభుత్వం నుండి పొందిన లబ్ది రికవరీ జరిగే అవకాశం ఉందని, ఇదే సమయంలో ప్రజాప్రాతినిధ్య చట్టం ప్రకారం ప్రభుత్వానికి తప్పుడు సమాచారం ఇచ్చినందుకు మరో ఐదేళ్ల పాటు ఏ ఎన్నికల్లో కూడా పాల్గొనే అవకాశం కోల్పోయే ప్రమాదం ఉందని న్యాయనిపుణులు అభిప్రాయపడుతున్నారు.



**అప్పీలుకు వెళ్తాం....**

హైకోర్టు తీర్పు వెలువడిన వెంటనే వనమా అభిమానులు పాతపాల్వంచలోని ఆయన స్వగృహంలో అత్యవసరంగా సమావేశమయ్యారు. ఈ సందర్భంగా వారు మీడియాతో మాట్లాడారు. తెలంగాణ హైకోర్టు ఇచ్చిన అనర్హత తీర్పును గౌరవిస్తున్నామని, అదే సమయంలో తీర్పుపై అప్పీలుకు వెళతామని వనమా వర్గీయులు మీడియాకు వివరించారు. వనమా ప్రజాబలంతో గెలిచిన ప్రజాదరణ ఉన్న నాయకుడని, సాంకేతికంగా జరిగిన పొరపాటుపై న్యాయస్థానాన్ని ఆశ్రయిస్తామని, వనమా అభిమానులు అధైర్యపడవద్దని సూచించారు.



## సంబురాలు చేసుకున్న జలగం అభిమానులు...

ఎంఎల్ఏ వనమాపై అనర్హత పిటీషన్ వేసి విజయం సాధించి హైకోర్టు తీర్పుతో 2018 నుండి ఎంఎల్ఏగా పరిగణించబడిన జలగం వెంకటరావు అభిమానులు కొత్తగూడెం నియోజకవర్గంలో జోరువానను సైతం లెక్క చేయకుండా రోడ్లపైకి వచ్చి సంబురాలు జరుపుకున్నారు. ఆలస్యం కావచ్చు కానీ ఎప్పటికైనా న్యాయమే గెలుస్తుందని జలగం హయాంలో కొత్తగూడెం వేగంగా అభివృద్ధి చెందిందని ఇకముందు కూడా కొత్తగూడెం నియోజకవర్గం అన్ని రంగాల్లో ముందుంటుందని ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. ఈ కేసు విషయమై రాష్ట్రంలో చిత్రమైన పరిస్థితి నెలకొందని చెప్పుకోవచ్చు. 2018 ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేసిన వనమాపై, అప్పటి వరకు టిఆర్ఎస్ ఎంఎల్ఏగా కొనసాగుతున్న జలగం వెంకటరావు, టిఆర్ఎస్ అభ్యర్థిగా పోటీచేసి ఓటమి చవిచూసారు. జలగంపై గెలిచిన వనమా గెలిచిన వెంటనే టిఆర్ఎస్ లో చేరి బిఆర్ఎస్ ఎంఎల్ఏగా కొనసాగుతున్నారు. ఇప్పుడు ఇద్దరికీ పార్టీ పెద్ద సిఎం కెసిఆరే కావడం విశేషం. ఏదిఏమైనా తెలంగాణ చరిత్రలో ఇదో ముఖ్యమైన ఘట్టంగా నిలిచిపోతుందని చెప్పుకోవచ్చు.

# ముఖ్యమంత్రి కెసిఆర్‌పై..

చెందుతున్నారని, ఆర్థిక, రాజకీయ ప్రయోజనం కోసం శ్రీనివాస్ రెడ్డి ఉబలాటం అనే విషయం జిల్లా ప్రజలందరికీ తెలుసునని అన్నారు. తెలంగాణ రాష్ట్రాన్ని సాధించి రాష్ట్రాన్ని అభివృద్ధి సంక్షేమంతో ముందుకు తీసుకుని వెళ్తున్న మహానేత కేసిఆర్ పై విమర్శలు చేస్తే నాలుక చీరేస్తామని అన్నారు. రానున్న రోజుల్లో ప్రజాక్షేత్రంలో శ్రీనివాస్ రెడ్డి ఒక రాజకీయ అజ్ఞానిక మిగిలిపోవడం ఖాయమని తెలిపారు. ప్రజా సంక్షేమ పాలన అందిస్తున్న ముఖ్యమంత్రి కేసీఆర్ వెంట ఖమ్మం జిల్లా ప్రజలు ఉన్నారని, రానున్న సార్వత్రిక ఎన్నికల్లో ఎవరు ఎన్ని డ్రామాలు చేసినా బిఆర్ఎస్ అభ్యర్థులు గెలుస్తారని అన్నారు. ఈ సమావేశంలో డిసిసిబి చైర్మన్ కూరాకుల నాగభూషణం, ఖమ్మం జిల్లా యూత్ అధ్యక్షులు చింతనిప్పు కృష్ణ చైతన్య, సీనియర్ నాయకులు, ఉద్యమకారులు ఉప్పల వెంకటరమణ, బొమ్మ రామ్మూర్తి, ఖమ్మం రూరల్ మండల్ పార్టీ ప్రెసిడెంట్ బెల్లం వేణు , ఇల్లందు నియోజకవర్గ నాయకులు యలమద్ది రవి, లింగన్న సతీష్, పగడాల నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

విద్య లభిస్తున్నదని ఆయన తెలిపారు. అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేసి, ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని చైర్మన్ అన్నారు. జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ మాట్లాడుతూ, ప్రతి శుక్రవారం చేపట్టే డ్రై డే కార్యక్రమం పకడ్బందీగా అమలు చేయాలన్నారు. డ్రై డే అంటే కేవలం పరిశుభ్రంగా వుండడం, మొక్కలు నాటడమే కాదని, ఇల్లు, పరిసరాల్లో పరిశుభ్రత, నీటి నిల్వలు లేకుండా చూడడం, దోమలు అభివృద్ధి చెందకుండా చూడడం అన్నారు. డెంగ్యూ పై అధికారులు అందరు అవగాహన కల్గి వుండాలని, ప్రజల్లో దోమల నియంత్రణపై అవగాహన కల్పించడం చేయాలన్నారు. అధికారులు, ప్రజాప్రతినిధులు డ్రై డే పాల్గొని, ప్రజల్లో చైతన్యం తేవాలన్నారు. ఫాగింగ్ యంత్రాల ఆవశ్యకతపై ప్రతిపాదనలు సమర్పిస్తే, సమకూర్చుటకు చర్యలు తీసుకుంటామన్నారు. జిల్లాలోని అన్ని సబ్ సెంటర్లకు ప్రభుత్వ భవనాలు మంజూరు అయినట్లు, 30 సబ్ సెంటర్ల నిర్మాణాలు పూర్తికాగా, 56 భవనాల నిర్మాణం ప్రగతిలో వుందని తెలిపారు. జిల్లాలో మన ఉరు-మన బడి క్రింద 426 పాఠశాలలు మెదటి విడతగా ఎంపిక చేసి, 177 పాఠశాలల పనులు పూర్తి అయినట్లు తెలిపారు. 101 పాఠశాలల్లో పెయింటింగ్ పనులు కావాల్సివుందని, 76 పాఠశాలల్లో పెయింటింగ్ పనులతో సహా పూర్తి కాగా, 57 పాఠశాలలు పునః ప్రారంభం చేసినట్లు, 209 పాఠశాలల్లో సివిల్ పనులు పూర్తికాగా, ఇప్పటివరకు రూ. 32 కోట్లు ఖర్చు చేసినట్లు ఆయన అన్నారు. పనులు పూర్తయితే, డ్యూయల్ డేస్కులు వస్తాయని, త్వరితగతిన పనుల పూర్తికి చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. ఎమ్మెల్సీ తాతా మధుసూదన్ మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గడిచిన 9 సంవత్సరాల్లో అత్యంత ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలలో అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో గణనీయమైన ప్రగతి సాధించామని, రాబోయో రోజుల్లో సైతం అదే ఒరవడితో ముందుకు వెళ్లాలన్నారు. జిల్లాకు వైద్య కళాశాలను మంజూరు చేయడం జరిగిందన్నారు. ఈ విద్యా సంవత్సరం నుండే 100 వైద్య విద్యార్థుల అడ్మిషన్లు జరుగుతాయన్నారు. సత్తుపల్లి ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య మాట్లాడుతూ, ప్రభుత్వ ఆసుపత్రుల స్థాయి పెంచి అన్ని వసతుల కల్పన చేస్తున్నట్లు తెలిపారు. వైద్య విధాన ఆసుపత్రులకు నూతన భవనాలు మంజూరుచేసి, నిర్మాణాలు చేపట్టినట్లు ఆయన అన్నారు. లక్షణాలు లేకుండా డెంగ్యూ వస్తున్నట్లు, ఈ దిశగా వైద్య ఆరోగ్య సిబ్బందికి అవగాహన కల్పించాలన్నారు. ప్రత్యేక సమావేశాలు ఏర్పాటుచేసి, సర్పంచ్, పంచాయితి కార్యదర్శులను అప్రమత్తం చేయాలన్నారు. ఇప్పుడిప్పుడే వర్షాలు ప్రారంభం అయ్యాయని, వైద్య ఆరోగ్య, పంచాయితీరాజ్ సిబ్బంది, ప్రజాప్రతినిధులు సమన్వయంతో ముందస్తు జాగ్రత్తలు చేపట్టాలని ఎమ్మెల్యే అన్నారు. సమావేశంలో ఖమ్మం జిల్లా పది సంవత్సరాల అభివృద్ధిపై రూపొందించిన బుక్ లెట్, డెంగ్యూ పై అవగాహన, నియంత్రణ చర్యల గురించిన పోస్టర్లను ఆవిష్కరించారు.

# రైతులు, నదీ పరివాహకులు జాగ్రత్త ఉండాలి

– అధికారులు అప్రమత్తంగా ఉండాలి
– ప్రమాదకరంగా నీరు ప్రవహిస్తున్న మార్గాల వద్ద బారికేట్లు ఏర్పాటు చేయాలి
– జిల్లా కలెక్టర్ కే.శశాంక



**మరిపెడ, జూలై, 25(మనం న్యూస్):** ఎడతెరపి లేకుండా వర్షాలు కురుస్తోండటంతో వాగులు, నదులు ఉప్పొంగి ప్రవహిస్తున్నాయని, ఈ సమయంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మహబూబాబాద్ జిల్లా కలెక్టర్ కే. శశాంక సూచించారు. మంగళవారం ఆయన మరిపెడ మండలంలోని పురుషోత్తమయగూడెం వద్ద ఉధృతంగా ప్రవహిస్తున్న ఆకేరు వాగును ఎస్పీ శరత్ చంద్ర పవార్ తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా అధికారులు ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉండాలని, ప్రధానంగా నదీ పరివాహక తండాలు, గ్రామాలను అలెర్ట్ చేయాలని, నదీని ఆనుకుని ఉన్న సాగు భూములకు సంబంధించిన రైతులు ఎవ్వరు అటు పక్క వెళ్లకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. అదే విధంగా ప్రమాదకరంగా నీరు ప్రవహిస్తున్న కారణంగా ఎవరూ కూడా చేపల వేటకు వెళ్లరాదని హెచ్చరించారు. మరో రెండు రోజుల పాటు వర్షాలు కురుస్తాయన్న వాతవరణ శాఖ హెచ్చరికల నేపథ్యంలో అధికారులు అలెర్ట్ గా ఉండాలన్నారు. గ్రామాల్లో విద్యుత్ సమస్య ఏర్పడకుండా చర్యలు తీసుకోవాలని, శిథిలావస్థకు చేరిన ఇళ్లలో ఉన్నవారిని హెచ్చరించాలన్నారు. అదే విధంగా ప్రమాదకరంగా రోడ్డు మీదుగా నదీ ప్రవాహం వెళ్తున్న దారుల వద్ద బారికేట్లను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ప్రజలు తడిచిన విద్యుత్ స్తంభాలను ముట్టుకోరాదని, దుస్తులు ఆరేసే సమయంలో దండేల విషయంలో జాగ్రత్త వహించాలన్నారు. నదీ ప్రవాహాల వద్ద సెల్ఫీల కోసం, ఫోటోలకు కోసం సహసాలు చేయరాదన్నారు. గ్రామాల్లో మంచి నీటి సమస్య ఏర్పడ కుండా చూసుకోవాలని సూచించారు. పశువులను సైతం మేత కోసం వాగు పరిసర ప్రాంతాలకు తొలుకెళ్లొద్దన్నారు. వారి వెంట తహసీల్దార్ పిల్లి రాంప్రసాద్, ఎంపీడీవో కేలోత్ ధన్సింగ్, ఎస్ఐ దూలం పవన్ కుమార్, ఆకేరు ఉధృతిని పరిశీలించిన మంత్రి సత్యవతిప్రమాదకరంగా ప్రవహిస్తున్న ఆకేరు వాగును మంగళవారం పురుషోత్తమయాగూడెం వంతెన వద్ద రాష్ట్ర మంత్రి సత్యవతి రాథోడ్ పరిశీలించారు. మరో రెండు రోజులు వర్షాలు పడనుండటంతో అందరు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఆమె వెంట బీఆర్ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నూకల నరేష్ రెడ్డి తదితరులున్నారు.

## వరదల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

## సీఐ సత్యనారాయణ



**తొర్రూర్, జూలై 25 (మనం న్యూస్):** తొర్రూర్ మండల ప్రజలకు పోలీసు వారి విజ్ఞప్తి మహబూబాద్ జిల్లాను రెడ్ జోన్ కింద ప్రకటించినందున అధిక వర్షపాతం నమోదు అయ్యే అవకాశం ఉన్నందున రైతులు ఎవరు కూడా నాట్లు వేయడానికి కూలీలను తీసుకెళ్లకూడదు మరియు పశువులను మేపడానికి పొలాల వెంబడి, వాగుల వెంబడి వెళ్లొద్దని ఆకేరు వాగు ఉధృతంగా ప్రవహిస్తున్నందున ఎవరు కూడా చేపలు పట్టుటకు వెళ్లకూడదు వాగులన్నీ ఉధృతంగా ప్రవహిస్తున్నందున రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు అవుతున్నందున అత్యవసరమైతే తప్ప ఎటువంటి ప్రయాణాలు చేయకూడదని, బోర్ బావుల వద్ద కరెంటు స్తంభాల వద్ద జాగ్రత్త వహిస్తూ పై నియమాలు పాటించాలని సీఐ సత్యనారాయణ కోరారు.

## ఆకెరూ వాగు సరిహద్దు గ్రామాలు అప్రమత్తంగా ఉండాలి



**తొర్రూరు, జూలై 25 (మనం న్యూస్):** తొర్రూర్ మండలంలోని కస్నా తండా ఆకెరూ వాగుకు దగ్గర గా ఉండటం తో వాగు ఉధృతంగా ప్రవహిస్తున్న నేపథ్యంలో కస్నా తండ ప్రజలను అప్రమత్తం చేశారుఅనంతరం సీఐ సత్యనారాయణ మాట్లాడుతూ గత వారం రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని అన్నారు, చెరువులు ,కుంటలు ,వాగులు పొంగిపొర్లుతుండడంతో ఎవరు కూడా చేపల వేటకు వెళ్లొద్దని సూచించారు సిఐ వెంట తహసిల్దార్ నాగేంద్ర ప్రసాద్, ఎంపీ ఎంపీవో గౌస్,ఎస్ఐ జగదీష్ ,పోలీస్ సిబ్బంది ,గ్రామ ప్రజలు పాల్గొన్నారు

## మేడిచెట్టు తండాలో క్షుద్ర పూజలు





**డోర్నకల్, జూలై 25 (మనం న్యూస్):** డోర్నకల్ మండలంలోని మేడిచెట్టు తండాలో సోమవారం రాత్రి సమయంలో తండాకు చెందిన వాంకుడోత్ శీను అనే వ్యక్తి ఇంటి ముందు గుర్తుతెలియని వ్యక్తులు ఇంటిముందు క్షుద్ర పూజలు చేసి మంత్రించినా వస్తువులను అన్నం పసుపు కుంకుమ క్షుద్ర పూజలకు వాడే వస్తువులను ఇంటి ముందు పడేసి వెళ్లిపోయారు. మంగళవారం తెల్లవారుజామున లేచి చూసేసరికి మంత్రించిన వస్తువులు ఉన్నాయని వాటిని చూసి భయభ్రాంతులకు గురవుతూ మమ్మల్ని కావాలని మాపై కక్షపూరితంగా క్షుద్ర పూజలు చేయిస్తున్నారని తెలియజేశారు. ఈ ఘటన చూసిన తండాలోని తండావాసులు భయాందోళనకు గురవుతున్నారు.

## పాకాల ఏటిపై హై లెవెల్ బ్రిడ్జి నిర్మించాలని నల్ల బెలూన్లతో నిరసన

**గార్ల, జూలై 25(మనం న్యూస్):** రాంపురం పాకాల ఎటు పై హై లెవెల్ బ్రిడ్జి నిర్మించాలని డిమాండ్ చేస్తూ మంగళవారంనాడు సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో నల్ల బెలూన్లతో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు కట్టబోయిన శ్రీనివాస్ మాట్లాడుతూ వారం రోజులుగా కురుస్తున్నటువంటి వర్షాలకు పాకాల ఏటిపై వరద ఉధృతి రోజు రోజుకు పెరిగిపోతుండటంతో రాంపురం మద్దివంచ గ్రామపంచాయతీ ప్రజలకు గార్ల మండలానికి దారి బంద్ అయిందని విచారం వ్యక్తం చేశారు.

## చెరువులను తలపిస్తున్న డోర్నకల్ మైనారిటీ హాస్టల్






**డోర్నకల్, జూలై 25 (మనం న్యూస్) :** మహబూబాబాద్ జిల్లా డోర్నకల్ లో చెరువులను తలపిచున్న మైనార్టీ విద్యాలయం విద్యాలయాలు మొదలైన సమయంలో గొరివిలో ఉన్నటువంటి మైనార్టీ ట్రాక్టర్లు డోర్నకల్ ప్రైవేట్ కృష్ణవేణి విద్యాలయంలోకి మార్చారు అక్కడ ఎడిట్ చూసినా పాములు బురద చెట్లు కనీసం దానిమీద లేక మున్సిపల్ మురికి నీటిని తాపిస్తున్న మైనారిటీ హాస్టల్ యాజమాన్యం మా పిల్లలు ఇబ్బంది పడుతున్నారని కొద్ది రోజుల క్రితం హాస్టల్ యాజమాన్యాన్ని ప్రశ్నించగా వారు తల్లిదండ్రులను కూడా ఎవరైతే వారిని ప్రశ్నించారు మీరు ఇప్పుడు తిట్టి వెళ్ళిపోతున్నారు కదా మీ పిల్లలు తర్వాత ఇక్కడే కదా ఉండేది వారి సంగతి తర్వాత చెప్తాం అని బెదిరించడంతో వారితో వాగ్వాదానికి దిగిన తల్లిదండ్రులను అరెస్టు చేయాలని కఠినంగా శిక్షించాలని ఉపాధ్యాయులు అంతా ధర్నా చేశారు మరి ఇక్కడ మురికి నీరు తాగుతున్న పిల్లలకు ఏమైనా అయితే పూర్తి బాధ్యత ఆ ఉపాధ్యాయులు భరిస్తారా రాష్ట్ర ప్రభుత్వంపై వెయిట్ వేస్తారు రాష్ట్ర ప్రభుత్వానికి సరైన వివరాలు ఇస్తే అక్కడికి ఆ మైనారిటీ హాస్టల్ను మార్చి ఉండేది కాదు కదా ఉపాధ్యాయులు కానీ తల్లిదండ్రులు కానీ పిల్లలు కానీ ఇన్ని ఇబ్బందులు ఎదుర్కోవాల్సిన అవసరం ఉండేది కాదు కదా ఇప్పటికైనా అధికారులు మేలుకొని వెంటనే ఆ మైనారిటీ హాస్టల్ భవనాన్ని పర్మినెంట్ భవనం వచ్చేంతవరకు ఇంతకుముందు ఉన్న కొరవి భవనానికి మార్చాలని విద్యార్థులు, వారి తల్లిదండ్రులు కోరుతున్నారు.

# అంగరంగ వైభవంగా పీర్ల పండుగ



**కురవి, జూలై 25 (మనం న్యూస్):** బంచరాయితండ లో ఘనంగా పీర్ల పండుగా సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా గ్రామవాసులు భక్తులు మాట్లాడుతూ... మొహరం వేడుక కాదు మహమ్మద్ త్యాగానికి ప్రతీక మొహరం అని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ఈ పండుగను పీర్ల పండుగనే భావిస్తారు. దట్టమైన ఊదు పొగలు, డప్పు మోతలతో, చర్ల కోలలతో దూలో దూలా అంటూ పీర్లను ఊరిలో ఊరేగింపు చేస్తారు. శత్రువులతో పోరాడి ప్రాణాలు అర్పించిన ముస్లిం వీరుల త్యాగానికి ప్రత్యేకంగా మొహరం పండుగను జరుపుకుంటారు. తొమ్మిది రోజులపాటు నిర్వహించే ఈ కార్యక్రమంలో ప్రతిరోజు ఉదు పోగలు సమర్పిస్తారు అని తెలిపారు. కొలిచే భక్తులకు కొంగు బంగారం గా లాల్ సాహెబ్, రణహుసేన్, పీర్ల అమితంగా ఆరాధిస్తారు. చావుడి నుండి పీర్లను బయటకు తీసినప్పుడు లాల్ సాహెబ్ ను కొబ్బరికాయ తోటి ముందు బయటికి తీస్తారు. తరువాత రణహుస్సేన్ ను మేకపోతులను గొర్రెపోతులను బలి ఇచ్చి బయటికి తీయడం జరుగుతుంది. అనంతరం చౌడి ముందు ఉన్న అగ్నిగుండంలో పీర్లను ఎత్తుకొని డప్పుల మోతల నడుమ ఉగ్రరూపం దాల్చి గుండంలో దొనకడం జరుగుతుంది. ఆ తర్వాత గ్రామాలలో పీర్లను తిప్పుతారు. లాల్ సాహెబ్, రణహుస్సేన్ పీర్లకు కొబ్బరికాయలు ఊదు పోగలు, బెల్లం, మట్టి లో పానకం సమర్పిస్తారు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవా, బాలు, కాపు, శేఖర్, శ్రీకాంత్, అశోక్, ఠాగూర్, ఉదయ్, రాహుల్, తదితరులు పాల్గొన్నారు.